

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 21 జనవరి 2026 | 15 పేజీలు










# గెలుపు గుర్రాల కోసం వేట..

- కరీంనగర్ కార్పొరేషన్‌లో వేడెక్కిన రాజకీయం
- మేయర్ పీఠమే లక్ష్యం
- బీసీ జనరల్ రిజర్వేషన్‌తో పెరిగిన పోటీ
- పార్టీ మార్పులు, చేరికలు జోరు

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నగర రాజకీయాల్లో అనూహ్యమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. ఈసారి మేయర్ స్థానం బీసీ జనరల్ కావడంతో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. బీసీ వర్గాల నుంచి ఆశావాహులు భారీగా ముందుకు రావడంతో పాటు, గెలుపు సత్తా ఉన్న అభ్యర్థుల కోసం పార్టీల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడతారు అన్న దానికంటే ముందుగా ఎవరికీ ఏ పార్టీ టికెట్ ఇస్తుందనే అంశమే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. పార్టీ మార్పులు, చేరికలు, అంతర్గత ఒప్పందాలు, చివరి నిమిషం వ్యూహాలతో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. బీ-ఫామ్ వచ్చేవరకు ఎవరు ఏ పార్టీలో ఉంటారో చెప్పలేని పరిస్థితి నెలకొనడంతో, ఈ ఎన్నికలు కరీంనగర్ రాజకీయాల్లో అత్యంత ఉత్కంఠభరిత పోరాటంగా మారనున్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. 2లో

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య చందుర్తి (వివరాలు లోపలి పేజీల్లో)

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

సూర్య ధర్మపురి: (వివరాలు లోపలి పేజీల్లో)

## అవగాహన, రోడ్డు భద్రత నిబంధనల పాటించుటతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

సూర్య కరీంనగర్ ప్రతినిధి (వివరాలు లోపలి పేజీల్లో)

పురపాలక ఎన్నికల నిర్వహణకు

## సంసిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని
- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో






## గ్రామాల్లో విడిసిల పేరిట దోపిడి...?

- ప్రముఖ దేవస్థానాలున్న గ్రామాల్లో అక్రమ టెండర్లు
- పంచాయతీ పాలకవర్గాలకు సంబంధం లేకుండా నిర్వహణ
- చోద్యం చూస్తున్న అధికారులు



సూర్య జగిత్యాల ప్రతినిధి 2లో

# గెలుపు గుర్రాల కోసం వేట

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

**కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నగర రాజకీయాల్లో అపూర్వమైన కదలికలు కనిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు మేయర్ పీఠాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో గెలుపు సత్తా ఉన్న అభ్యర్థుల కోసం తీవ్ర అన్వేషణ కొనసాగుతోంది.**

**- బీసీ జనరల్ మేయర్ - కీలక మలుపు**

ఈసారి మేయర్ స్థానం బీసీ జనరల్ కావడం ఎన్నికల రాజకీయాలను పూర్తిగా మార్చేసింది. బీసీ వర్గాలకు చెందిన ఆశావాహుల సంఖ్య అన్ని పార్టీల్లోనూ భారీగా పెరిగింది. గతంలో రాజకీయాలకు దూరంగా ఉన్న కొందరు స్థానిక నేతలు కూడా ఈసారి పోటీకి సిద్ధమవుతున్నారు. బీసీ ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టిన పార్టీలు, డివిజన్ వారీగా సామాజిక సమీకరణలను గణనలోకి తీసుకుంటూ వ్యూహాలు రచిస్తున్నాయి.

ప్రభుత్వ పార్టీ అయిన కాంగ్రెస్?కు కార్యకర్తల బలం ఉన్నప్పటికీ, నగర ఎన్నికల్లో అవసరమయ్యే ఆర్థిక సామర్థ్యం, గెలిచే ఇమేజ్ ఉన్న అభ్యర్థుల విషయంలో కొంత ఇబ్బంది ఉందన్న చర్చ నడుస్తోంది. దీంతో పార్టీ ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, స్క్రీనింగ్ కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపికకు సిద్ధమైంది. ఇటీవల పార్టీలో చేరికలు పెరగడం కాంగ్రెస్?కు కొంత ఊపునిస్తుండగా, కీలక డివిజన్లలో మాత్రం బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ కొనసాగుతోంది.

గత రెండు పర్యాయాలుగా నగర కార్పొరేషన్?పై ఆధిపత్యం చెలాయించిన బీఆర్ఎస్కు ఈసారి కూడా అభ్యర్థుల ఎంపికలో కొంత ఆధిక్యం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన, గెలిచిన చాలా మంది మాజీ కార్పొరేటర్లు ఇప్పటికీ పార్టీతోనే




కొనసాగుతున్నారు. ఈ అనుభవం, స్థానిక స్థాయిలో ఉన్న నెట్‌వర్క్ బీఆర్ఎస్కు ప్రధాన బలంగా మారింది. అయితే అధికారంలో లేని పరిస్థితి, ప్రభుత్వ వ్యతిరేకత ఎంతవరకు ప్రభావం చూపుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ ఈసారి సంఖ్యాపరమైన పోటీ కంటే గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఆశావాహులు ఉన్నప్పటికీ, పార్టీ గెలుపు సత్తా, సామాజిక వర్గాల మద్దతు, వ్యక్తిగత ఇమేజ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటోం ది. బీజేపీ వ్యూహం చివరి దశలో కీలకంగా మారే అవకాశముందని విశ్లేషకులు అంటున్నారు.

ఎన్నికల వేళ పార్టీ మార్పులు సహజమే అయినా, ఈసారి కరీంనగర్?లో అవి మరింత తీవ్రంగా కనిపిస్తున్నాయి. బీ-ఫామ్ దాకా ఎవరు ఏ పార్టీలో ఉంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. టికెట్ దక్కకపోతే పార్టీ మారే అభ్యర్థులు, చివరి నిమిషంలో సమీకరణలు మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అభ్యర్థుల ఎంపికతో పాటు నగరంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, ట్రాఫిక్, శానిటేషన్, నిరుద్యోగం వంటి అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధానంగా మారనున్నాయి. గత పాలకుల పనితీరుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావం కూడా ఫలితాలను నిర్ణయించనున్నాయి. మొత్తానికి కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికలు వ్యూహాల యుద్ధంగా మారాయి. గెలుపు గుర్రాలను సరిగ్గా ఎంచుకున్న పార్టీకి విజయం దక్కే అవకాశం ఎక్కువ. చివరికి ఎవరి వ్యూహం ఫలిస్తుందో తీర్పు మాత్రం ప్రజలదే.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్‌కు అవసంమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ విని యోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పూర్తి పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, అవసరమైన పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఇతర సిబ్బంది సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు.

# గ్రామాల్లో విడిసిల పేరిట దోపిడి...?

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు సంబంధం లేకుండా, అధికారులకు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా టెండర్ల బాగోతం యదేచ్ఛగా కొనసాగుతుంది. ఈ టెండర్ల ద్వారా వచ్చిన డబ్బులు గ్రామాల్లోని “ప్రముఖుల” జేబుల్లోకి వెళ్తున్నాయి. ముఖ్యంగా ప్రముఖ దేవస్థానాలున్న గ్రామాల్లో అక్రమ టెండర్ల నిర్వహణ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని దేవస్థానాల్లో కొనసాగే ప్రత్యేక ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకునే భక్తులనే టార్గెట్ చేస్తూ అక్రమంగా టెండర్లు నిర్వహించి డబ్బులు పంచుకుంటున్నారు. అక్రమంగా టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు అధిక ధరలకు పూజా సామాగ్రి అమ్ముకుని భక్తులని నిలువుదోపిడీకి గురి చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వారికి అక్రమ టెండర్లలో వాటాలున్నాయా అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**- నల్లగొండ నరసింహా స్వామికే అక్రమార్కుల పంగనామాలు**

కొడిమ్యాల మండలంలోని నల్లగొండలో ప్రముఖ దేవస్థానం నరసింహా స్వామికే అక్రమార్కులు పంగ నామాలు పెడుతున్నట్టు సమాచారం. వచ్చే పౌర్ణమికి స్వామివారి జాతర ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్కులు దేవస్థానానికి సంబంధం లేకుండా వెహికిల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తారని, పార్కింగ్ చేసిన తర్వాత ఇచ్చే రసీదుపై దేవస్థానం ముద్ర ఉంటుందని తెలిసింది. అంతే కాకుండా ఎలాంటి అనుమతి లేకుండా పెద్ద ఎత్తున మద్యం నిలువ చేసి విక్రయాలు కొనసాగిస్తుంటారని, ఇందుకోసం అక్రమార్కులకు డబ్బులు చెల్లిస్తారని, ఇందులో అధికారులకు కూడా వాటాలు ఉంటాయని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**- బీర్పూర్ లక్ష్మి నరసింహుని జాతరలోనూ అక్రమ టెండర్ల హవా**

బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుండి ప్రారంభమై 11 రోజుల పాటు అత్యంత వైభవంగా కొనసాగుతాయి. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఇక్కడ కూడా దేవస్థానంతో సంబంధం లేకుండా వాహనాల పార్కింగ్, అక్రమంగా వైన్స్ నిర్వహణకు టెండర్లు నిర్వహించినట్టు తెలిసింది. ఈ డబ్బులను గ్రామ అభివృద్ధికి కేటాయిస్తామని చెప్తున్నప్పటికీ అధికారికంగా టెండర్లు నిర్వహిస్తే గ్రామానికి ఆదాయం సమకూరి అభివృద్ధికి ఉపయోగపడేదని, అక్రమంగా టెండర్లు నిర్వహించడం వలన కొందరి “జేబులు” నిండటమే కాకుండా స్వామివారి భక్తుల మనోభావాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- దుబ్బరాజన్న.....విడిసిల ఆగడాలు అరికట్టన్నా....!**

సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కొనాపూర్ లో కొలువై ఉన్న ప్రఖ్యాత శైవ క్షేత్రం శ్రీ దుబ్బ రాజేశ్వర



స్వామి దేవస్థానంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతాయి. సుమారు 5 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. పెంబట్ల గ్రామంలో కొందరు విడిసి పెద్దలు దేవస్థానంతో సంబంధం లేకుండా అక్రమంగా టెండర్లు నిర్వహించి కొబ్బరికాయలు, బెల్లం విక్రయించుకునుటకు సుమారు రూ 2 లక్షల 60 వేలకు ఓ వ్యాపారికి అమ్ముకున్నట్టు తెలిసింది. టెండర్ దక్కించుకున్న వ్యాపారి కొబ్బరికాయలు, బెల్లం రెట్టింపు ధరలకు భక్తులకు విక్రయిస్తాడు. ఇతనికి విడిసి సభ్యుల అండ ఉంటుంది. గత సంవత్సరం రూ 20 ఉన్న కొబ్బరికాయ రూ 60 కి, రూ 80కి కిలో ఉన్న బెల్లాన్ని దాదాపు రెట్టింపు ధరలకు విక్రయించగా భక్తులు గొడవకు దిగిన సందర్భాలు ఉన్నాయి. కొనాపూర్ గ్రామంలోనూ కొబ్బరికాయలు, బెల్లం విక్రయించడానికి, వాహనాల పార్కింగ్ కు అక్రమ టెండర్లు నిర్వహించడానికి విడిసి సభ్యులు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. అయితే ఇంత విచ్చలవిడిగా విడిసిల పేరుతో బహిరంగంగా దోపిడీకి పాల్పడుతున్నా అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. డివిజన్ స్థాయి పోలీస్ అధికారి అక్రమ టెండర్ల విషయం మాకు సంబంధం లేదని తేల్చి చెప్పడం విడ్డురంగా ఉందని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**మాకు సంబంధం లేదు**

**- డిఎస్పీ రఘు చందర్**

విడిసిల అక్రమ టెండర్లతో మాకు సంబంధం లేదు. పంచాయతి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకునే వీలు ఉంది. ఇందులో మేము కలుగజేసుకోలేం.

**అక్రమ టెండర్లు నిర్వహించరాదు**

**- మాదన్మోహన్, జిల్లా పంచాయతీ అధికారి**

జిల్లాలో అక్రమ టెండర్లు నిర్వహించరాదు అలా నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహించిన విడీసీల అక్రమ టెండర్ల వ్యవహారం మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ టెండలు నిర్వహిస్తే సహించం.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 21 జనవరి 2026 3


### గ్రామీణ ప్రాంతాల్లో

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**సూర్య చందుర్తి.01**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగవారం చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొబైల్ ఎక్స్ రేను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి ముక్త బారత్‌లో భాగంగా 24 లక్షతో మొబైల్ ఎక్స్ రేను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని గుర్తింపు పొందిన టీబీ రోగులకు మొబైల్ ఎక్స్ రేల ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్యం అందించేందుకు వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.గ్రామాల్లోకి వెళ్లి టీబీ రోగులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. నూతన టెక్నాలజీ ద్వారా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.టీబీ నిర్ధాన అయితే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు నెలలు ఉచిత మందులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వేములవాడలోని వంద పడకల ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. చందుర్తి మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని త్వరలోనే రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభిస్తామని తెలిపారు.

# కేసుల పరిష్కారంలో జాప్యం వద్దు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే - మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**

**- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి - నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు ఆదేశం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూరేలా చూడాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి, నేరస్తులకు శిక్ష పడేలా న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. విచారణలో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

**- ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు**

రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అధికారులు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ప్రజలు భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.



**- నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలి**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి, మట్కా, జూదం, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. గంజాయి రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**- రోడ్డు భద్రతపై అవగాహన**

'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా 'నో హెల్మెట్... నో పెట్రోల్' నిబంధనపై అవగాహన పెంచాలని, పెట్రోల్ బంకుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ మద్య పానంపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ సమా వేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్,అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్రచారి, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవి, పిసిఆర్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, ఆర్ఐలు మధుకర్, యాదగిరి, రమేష్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్‌కు అన్ని వసతులు కల్పించాలి

**- నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవద్దు - అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్‌లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామ పంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్‌రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగిం చాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒక సారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు.సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ కోసం ముందస్తుగా సమావేశం నిర్వ హించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## వీఆర్ఏలను ప్రభుత్వం గుర్తించాలని ప్రభుత్వ విప్‌కు వినతి

**సూర్య కోనరావుపేట**



మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 61ఏండ్ల పైబడిన వీఆర్ఏలను గుర్తించాలని కోరారు. ఈ మేరకు ధర్మారం గ్రామంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ 10వేలకు పైగా వీఆర్ఏలను జి.ఓ. 81,85 ప్రకారం జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస సబార్డినేట్‌గా రెగ్యులైజర్ చేస్తూ జారీ చేశారన్నారు. ఇంక వీఆర్ఏలలో 55 నుండి 61 సంవత్సరాల పైబడిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. కారుణ్య నియమాలు చేపట్టి తమకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఇక్కడ వీఆర్?ఏలు తోట మల్లయ్య, శంకరయ్య, లక్ష్మిరాజం, నాంపెల్లి, దేవయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన యువకుడు అక్కెనపల్లి సుజిత్ సోమవారం అర్ధరాత్రి హైదరాబాద్ సమీపంలోని కొంపల్లి వద్ద తన ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సుజిత్ మృతితో శాత్రాజ్ పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సుజిత్ హైదరాబాదులో బీటెక్ చేస్తున్నాడు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**- ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహణ**

**సూర్యముస్తాబాద్**



వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఆర్య వైశ్య మహిళా సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక శివాలయంలోని దేవి విగ్రహానికి పుష్పమాలలు వేసి,కుంకుమార్చనలు, అభిషేకాలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్యవైశ్య సమాజానికి ఆదర్శంగా నిలిచిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి త్యాగం,ధర్మ పరిరక్షణ కోసం చేసిన ఆత్మార్పణ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా శక్తి, ధైర్యం, ధర్మనిష్ఠకు ప్రతీకగా దేవి నిలిచిందని వారు తెలిపారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవి కృపతో సమాజం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## వాహనదారులు తప్పకుండా ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోవాలి

**- ఎంవిఐ వంశీధర్**

**సూర్య. ఇల్లంతకుంట**




ప్రతి వాహనాదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్,టాక్సిలు చెల్లించి, హెల్మెట్, సీట్ బెల్ట్‌లు ధరించాలని ఎంవిఐ వంశీధర్ సూచించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎంవిఐ వంశీధర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, టాక్సీలు చెల్లించి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను, కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై త్రిప్పరాదన్నారు. వ్యవసాయం కోసం అనుమతి పొందిన ట్రాక్టర్లను రవాణా కోసం వినియోగించవద్దని సూచించారు. ఆటోలలో పరిమితకు మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా 6 వాహనాలపై కేసులు నమోదు చేశారు. తనిఖీలలో కానిస్టేబుల్ ప్రశాంత్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 21 జనవరి 2026 

# తల్లి,కొడుకులపై దాడి... నగలు చోరీ...

## - చాకిరేవు వద్ద ఘటన - దొంగల కోసం పోలీసులు గాలింపు

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలో దొంగలు బీభత్సం సృష్టించారు. చాకిరేవు వద్దకు బట్టలు ఉతికేందుకు వెళ్ళిన ఓ వృద్ధురాలిపై,అడ్డు వచ్చిన కొడుకుపై దాడి చేసి మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన పట్టణంలో కలకలం రేపింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్‌కు చెందిన వన్నెల గంగు (67) ఆమే కొడుకు రవి తో కలసి పట్టణంలోని ఎస్సారెస్పీ కాలువ ప్రక్కన దోబీ ఘాట్ వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్ళింది బట్టలు ఉతుకుతున్న క్రమంలో అక్కడికి వచ్చిన దుండగులు ఒక్కసారిగా వృద్ధురాలు, ఆమే కొడుకుపై దాడి చేసి మెడలో ఉన్న బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు.ఈ దాడిలో వృద్ధురాలికి, ఆమె కొడుకు తీవ్ర రక్త గాయాలవ్వగా వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. వారు ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన





స్థలానికి చేరుకున్న పోలీసులు దుండగుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో ప్రాణాపాయం తప్పింది. పట్టణంలో పట్టపగలే దాడి జరగడంతో పట్టణ వాసులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.దుండగుల కోసం పోలీసులు గాలిసు_న్నారు.

**- అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలి**

**- ఎస్సై కిరణ్ కుమార్**

వృద్ధురాలపై దాడి చేసి బంగారం ఎత్తుకుపోయిన ఘటనలో పోలీసులు అలర్ట్ అయ్యారు ఈ మేరకు ఎస్సై కిరణ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వృద్ధురాలిపై దాడి చేసి బంగారాన్ని అపహరించిన దొంగలు మెరూన్ కలర్ షర్ట్, తెల్లని షర్ట్ తో ముఖానికి మాస్క్‌లు ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చి దాడి చేసినట్లు. తెలిసిందని. ఎవరైనా అటువంటి పోలికలతో అనుమానస్పదంగా కనిపిస్తే 87126 56794 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై కిరణ్ కుమార్ కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి చేయుత

## - ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవం చేసిన పుట్ల శాసనసభ్యులు ఉన్న సంజయ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దర్శనమని పిల్లలు కొనసాగించాలని దేశంతో గ్రామ ప్రజలు దాతల చొరువతో క్రీడామైదానాన్ని ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలో



క్రీడా మైదానం లేకపోయినా, గ్రామస్తులే స్వయంగా చందాలు వేసుకొని ఎంతో కష్టపడి క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు.ఇలాంటి సామూహిక ప్రయత్నాలు గ్రామ ఐక్యతకు, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు.అలాగే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని, కులం -మతం అనే తేడాలు పక్కనబెట్టి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో గెలుపుఓటములను సమానంగా స్వీకరించి, క్రీడాస్ఫూర్తిని నిలబెట్టుకోవాలని కోరారు.యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవరుచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆకాంక్షించారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి టీచర్ల కృషి చేయాలి

## - కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ నిర్విరామ కృషి చేయాల్సి ఉంటుందని కరీంనగర్ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు ఎల్.రమణ అన్నారు. జగి త్యాల జిల్లా ఉపాధ్యాయ భవనంలో జిల్లా విద్యా ధికారి కె రాము, తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, దంతవైద్యులు రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు నూతన క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ రామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు విద్యార్థుల భవితను తీర్చిది ద్దడంలో ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ తపస్ సభ్యుల కృషి ప్రశంసనీయమన్నారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ పిఆర్సి, డిఏల



వంటి ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు.టీచర్ల ఎదుర్కొంటున్నా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు.తపస్ పాఠశాలల్లో విద్యా ర్థులకు మౌలిక వసతుల కల్పనకోసం శ్రమిస్తుందని రాజశేఖర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా బాధ్యులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ ముందుంటుం దన్నారు.తపస్ రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు, గడ్డం మహిపాల్ రెడ్డి, భోనగిరి దేవయ్య, వీరమల్ల వెంకటరమణరావు తదిత రులు ప్రశాంగించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన ఎలిగేటి రాజేంద్రప్రసాద్, మల్హర్ రావు, మహేశ్వర శర్మ తదితరులను సన్మానించారు.

# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వాసవి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్య



క్రమంలో గౌరవ అధ్యక్షులు గంప ఆనందం,ఎలుగందుల సత్య నారాయణ,ఆలయ కమిటీ చెర్మెన్ చౌదారపు లక్ష్మీనారాయణ, కూరగాయల రవి కుమార్, పట్టణ అధ్యక్షులు పిప్పరి జేగన్,బి ఆంజనేయులు, మహిళా భక్తులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆశ్చర్యంలో అధికారుల బదిలీలు

**- రాజకీయ ఒత్తిళ్లే కారణమా?**

**సూర్య మల్లాపూర్**

మండల వ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తున్న పదవుల్లో భాగంగా తహసిల్దార్, ఎస్సైలు ఒకే రోజు బదిలీలు కావడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మండలంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కె.రాజు, తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుగ్గిళ్ల రమేష్ లు మంగళవారం బదిలీ కావడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఎస్సై, తహశీల్దార్ లపై రెండు సంవత్సరాల కాలపరిమితి, ఏలాంటి ఆరోపణలు లేకుండానే అధికారులు బదిలీలు కావడంతో రాజకీయ ఒత్తిళ్లే కారణమని మండల ప్రజలు కోడై కూస్తున్నారు. అయితే ఇసుక అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయడమే ఆ అధికారులకు శాపంగా మారిందా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఏదిఏమైనప్పటికీ మండలంలో కీలకపాత్ర పోషించాల్సిన అధికారులు ఇద్దరు ఒకేసారి బదిలీ కావడం పలు అనుమానాలకు దారితీసింది?

# గంగారాం తండాలో వైద్య శిబిరం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని గంగారాం తండా గ్రామంలో సర్పంచ్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పీహెచ్‌సీ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో



గ్రామానికి చెందిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొని సేవలు అందించారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సలహాలు పొందారు.

# ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా శ్యాంసుందర్ రెడ్డి

**సూర్య పెగడపల్లి**





మండలంలోని నంచర్ల గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డిని మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల ఉపసర్పంచుల సమావేశంలో అధ్యక్షునిగా ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షుడిగా కాకర్ల సతీష్, అజ్మీర రజిత, ప్రధాన కార్యదర్శిగా బత్తుల ప్రదీప్,సంయుక్త కార్యదర్శి తౌటు శేఖర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో జరగబోయే ఐదు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కౌంటింగ్ హాళ్లు, బ్యారికేడ్లు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, స్ట్రాంగ్ రూమ్‌లు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను వివరంగా పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల కౌంటింగ్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ పరిశీలనలో జగిత్యాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

## - 20 కోట్ల రూపాయల తో సుల్తానాబాద్ అభివృద్ధి - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు భాగంగా మహిళా గ్రూపులకు రూ.లు 58,86, 470 /- విలువ గల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేసారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధిని మరిచి పాలన కొనసాగించిందని మహిళలకు



వడ్డీ లేని రుణాలను అందించిన దాఖలాలు లేవని గతంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఉన్నత స్థితికి తీసుకువచ్చేలా కృషి చేశారని అనంతరం వచ్చిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పేరుతో అందించిన చీరలను సోదరీమణులు ఏ ఒక్కరూ ధరించిన దాఖలాలు లేవని వారు ఇచ్చిన చీరలు ఎక్కడ కనిపించే ఓ ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు గర్వంగా తలెత్తుకునేలా ఉండే చీరలను పంపిణీ చేస్తున్నారని సూచించారు. అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో ఆర్ అండ్ బిని ఎనిమిది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అత్యంత ఆధునికరంగా సుందరీ కరణ నగరంగా అభివృద్ధి పరచమన్నారు. ప్రజలందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్



ప్రభుత్వానికి అనుకూలంగా అండగా వ్యవహరించాలన్నారు. అభివృద్ధి పరచడం తన వంతని ప్రశ్నించి అభివృద్ధిని కోరడం ప్రజల వంతని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, తాసిల్దార్ బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పార్టీ శ్రేణులు శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు సమత కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్, అంతటి పుష్పలత, మమ్మద్ నిషాద్ రఫీక్, అమీర్ శెట్టి రాజలింగం, ముత్యాల రవీందర్, గరిగే శ్రీనివాస్, కుమార్ కిషోర్, న్యాతరి శ్యాంసుందర్, సిద్ధ తిరుపతి, గాదాసు రవీందర్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, తొర్రికొండ ప్రభాకర్, లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి సతీష్‌ను సన్మానించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ ప్రభుత్వ పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యుడు కవ్వంపల్లి సతీష్‌ను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సతీష్ మర్యాదపూర్వకంగా రాజ్‌ఠాకూర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవ్వంపల్లి సతీష్ పాతికేళ్లుగా దళితుల అభ్యున్నతికి చేస్తున్న కృషి, ప్రజా సమస్యల పై పోరాడుతూ, దళిత సంఘాల్లో చురుగ్గా పాల్గొనడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులు కావడంతో అతనిపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం కవ్వంపల్లి సతీష్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ప్రజల మధ్యలో ఉంటూ దళిత సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారం కోసం తనవంతు కృషి చేయడం జరిగిందని, సినీ హీరో అభిమాన సంఘాల ఐక్య వేదిక ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని, రామగుండం గురుకుల పేరంట్స్ కమిటీ నాయకునిగా విద్యార్థుల సౌకర్యాల కోసం కృషి చేసినట్లు చెప్పుకొచ్చారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు, తాను చేస్తున్న సేవలను గుర్తించి సహకరించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు, కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామికి, ఎస్సీ జిల్లా అధికారి రవీందర్‌కు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం నాయకులకు, సినీ హీరోల అభిమాన సంఘాల నాయకులకు, గురుకుల కళాశాలల పేరంట్స్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖో -ఖో పోటీల్లో పెద్దపెల్లి జిల్లా రెండో స్థానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపెల్లి జిల్లా సబ్ జూనియర్ ఖో-ఖో టీం రాష్ట్ర స్థాయి పోటీల్లో చారిత్రక విజయం సాధించింది. మొదటిసారిగా అసోసియేషన్ ఏర్పడిన తర్వాత సీనియర్స్ రాష్ట్ర స్థాయి ఖో-ఖో టోర్నమెంట్ నిర్వహించడం, సబ్ జూనియర్స్‌లో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానమును కైవసం చేసుకుంది. రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ నారాయణపేట జిల్లాలో జరిగిన ఖో-ఖో పోటీల్లో సెమీ ఫైనల్‌లో మహబూబ్నగర్ పై గెలిచి ఫైనల్లో అదిలాబాద్ వర్సెస్ పెద్దపెల్లి జిల్లా ఆడడం జరిగింది. ఈ రెండు జట్ల మధ్య పోటా పోటీ జరిగి పెద్దపెల్లి జిల్లా రెండో స్థానాన్ని దక్కించుకున్నదని ఖో-ఖో సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి లక్ష్మణ్, డాక్టర్ వేల్పుల కుమార్ తెలిపారు. పి ఈ టి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యక్షులు డాక్టర్ భూపెల్లి నారాయణ, ప్రసాద్, షఫీ, సంధ్యారాణి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కిష్టయ్య, కోచ్ గణేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్త మాటు చెరువును, కెనాల్ ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



కొత్త మాటు చెరువును, కెనాల్ ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు. అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని కొత్త మాటు చెరువుకు శ్రీపాద ఎల్లంపల్లి టూ టిఎంసి నుండి కెనాల్ ద్వారా కొత్త మాటుచెరువుకు సాగునీరు రావడం లేదు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇటీవల అడవి శ్రీరాంపూర్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రజలు మంత్రి గారికి విన్నవించుకోవడం జరిగింది. ఈ విషయంపై మంత్రి వెంటనే స్పందించి మీరు వెంటనే వెళ్లి అట్టి కెనాల్ ను, చెరువును పరిశీలించమని చెప్పడం జరిగింది. దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్, ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు లక్కం లక్ష్మీ ప్రభాకర్, సాదా స్వామి, వీరగోని అజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెనాల్‌ను, చెరువును పరిశీలించడం జరిగింది.

## 16వ డివిజన్‌లో పెరిగిన వీధి కుక్కల బెడద

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8వ కాలనీకి సంబంధించిన 16వ డివిజన్‌లో వీధి కుక్కల బెడద అత్యధికంగా పెరిగిపోయింది. ముఖ్యంగా ఉదయం రాత్రి వేళల్లో ప్రజలు, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కల దాడుల భయం కారణంగా ప్రజలు బయటకు రావడానికి కూడా సంకోచిస్తున్నారు. అందువల్ల సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టి, ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకం

**- రెండో రోజు సర్పంచ్‌ల శిక్షణలో డిపివో**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే సర్పంచ్‌ల పాత్ర కీలకమని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. మండలంలోని పెద్దబొంకూర్ లో మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న పెద్దపల్లి జిల్లా సర్పంచ్ లకు రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు 5 రోజుల పాటు జరుగుతాయని, సర్పంచ్‌లు శిక్షణ తరగతులకు వంద శాతం సర్పంచ్‌లు హాజరు కావాలని సూచించారు. తద్వారా గ్రామ పంచాయతీ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉంటారని అన్నారు. తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు, పారిశుద్ధ్య నిర్వహణపై, అక్రమ వెంచర్ల నిలిపివేత వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పివో దేవకీ దేవి, ఎంపిడిఓలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మురికి కాలువలో చెత్తా చెదారం తొలగింపు

**- పరిశీలించిన సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని ఏడవ వార్డు ప్రధాన రహదారిలో మంగళవారం మురికి కాలువలో పేర్కొనిపోయిన చెత్త చెదారం తొలగింపు జరిగింది. ఈ పనులను స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. ఆర్‌డబి రోడ్డు పక్కన కాలువలో భారీగా పిచ్చి మొక్కలు పెరిగాయని మట్టి కూరుకొని పోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు దీంతో స్పందించిన సర్పంచ్ పల్లె ప్రతిమ జే.సీ.బి ద్వారా ఈ చెత్తాచెదారం తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక వార్డు సభ్యులు ఖండే సాహితీ పోశం, మాజీ సర్పంచ్ నాడెం లింగయ్య పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



పట్టణ శివారులోని గోదావరి నది సమీపంలో జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యవేక్షించారు. సింగరేణి ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలసి జాతర జరగబోయే ప్రాంగణాన్ని సందర్శించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భక్తి భావంతో వనదేవతల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. అనంతరం సంక్రాంతి పండుగను సందర్భాన్ని పురస్కరించుకుని కైట్ ఎగరవేశారు.

# జాతీయ ఓటర్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని బూత్ స్థాయి పోలింగ్ అధికా




రులు నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్లకు సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామం, వార్డు స్థాయిలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. 25న కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యత, ఆవశ్యకతపై తదితర అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన వంటి పోటీలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు

# కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులే కరువయ్యారు

## - కాంగ్రెస్-బీజేపీలపై బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఫైర్

**సూర్య కరీంనగర్**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులే కరువయ్యారని, అందుకే బీఆర్ఎస్ నుంచి నాయకులను తీసుకెళ్లి టికెట్లు ఇస్తున్నారని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆరోపించారు. మంగళవారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధి విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెప్పుకునే అర్హత లేదని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు దగ్గరపడగానే అభివృద్ధి పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారని, గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నగరానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే కరీంనగర్ సుందర నగరంగా



అభివృద్ధి చెందిందని, నగర అభివృద్ధి చేసింది మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అని స్పష్టం చేశారు. కందువా మార్పుగానే మాటలు మారుతున్నాయని, బీజేపీలో చేరిన మాజీ మేయర్‌ను సొంత పార్టీ నేతలే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. డంప్ యార్డ్‌కు రూ.100 కోట్ల నిధులు తెచ్చిన తర్వాతే బీజేపీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ గెలిస్తేనే కరీంనగర్ అభివృద్ధి కొనసాగుతుందని, ప్రజలు చైతన్యవంతులుగా బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ కార్పొరేటర్ దిండిగాల మహేష్, కచ్చు రవి, బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర బీఆర్ఎస్వి అధ్యక్షులు బొంకూరి మోహన్, 47వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 21వ డివిజన్ అధ్యక్షులు తొంటి రాజేందర్, 13వ డివిజన్ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, 55వ డివిజన్ అధ్యక్షులు జల్లోజి శ్రీనివాస్, 62వ డివిజన్ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్, 47వ డివిజన్ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూరెల్ల సరోజా, యూత్ నాయకులు ఒడ్నాల రాజుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పలువురు వ్యక్తులపై రౌడీ షీట్‌లు, సస్పెక్ట్ షీట్‌లు ఓపెన్

## - కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా, గత నేర చరిత్రను పరిశీలించి నేర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఏడుగురు మంది వ్యక్తులపై రౌడీ షీట్‌లు, సస్పెక్ట్ షీట్‌లు ఓపెన్ చేయబడినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన ఏడెల్లి సతీష్, కల్వ సతీష్, తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ ముస్తాక్, ఫకీర్‌పేట గ్రామానికి చెందిన అడప వంశీ, రామగుండంకు చెందిన తుండ్ల సాయి వర్షిత్, కొండమీదీ సాయి కార్తిక్, మారుతీనగర్, కరీంనగర్ కు చెందిన ముత్తోజు సాయి తేజ అనువారు గతంలో పలు నేరాలకు పాల్పడి, ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించబడినందున వారి పై రౌడీ షీట్‌లు, సస్పెక్ట్ షీట్‌లు ఓపెన్ చేయడం జరిగింది. ఇకపై వారి



కదలికలను కట్టుదిట్టంగా పర్యవేక్షించడంతో పాటు, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎవరికైనా నేర సంబంధిత సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోరారు. మాదక ద్రవ్యాలు అనగా గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు సేవించిన, అమ్మినను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినను, స్త్రీలతో అసభ్యకరంగా ప్రవర్తించినను మరియు ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినను ఎవరైనా దొంగ కాగితాలు సృష్టించి భూకబ్జాలు చేసినను, జూదం ఆడినను, సైబర్ నేరాలకు పాల్పడినను, మొబైల్ ఫోన్లలో చట్టవ్యతిరేకంగా ఫేస్బుక్లలో, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ గ్రూపులలో ఎవరివైనా నగ్న ఫోటోలు మార్ఫింగ్ చేసి పెట్టినను, మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా మాధ్యమాలలో పెట్టినను కఠినమైన చర్యలు తీసుకుంటామని ఒకవేళ మరల నేరాలు చేస్తే పీడి యాక్ట్ కేసులు నమోదు చేయబడును అని రూరల్ ఇన్స్పెక్టర్ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం నుండి కరీంనగర్ వరకు లోయర్ మానే డ్యాం పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బ్రిడ్జి



జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గన్నేరువరం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం 77 కోట్లు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రమంత్రి బండి సంజయ్ శంకుస్థాపన కూడా చేయలేదని మండిపడ్డారు. హామీలు ఇచ్చుడే తప్ప అమలు చేయడం లేదన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున మూడు మండలాల ప్రజలతో కలిసి రాజీవ్ రహదారిపై ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# టెక్నీషియన్ల డైరీ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా ఏసీ, రిఫ్రిజిరేషన్, వాషింగ్ మెషిన్ టెక్నీషియన్స్ అసోసియేషన్ డైరీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విన్నర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో టెక్నీషియన్ల సేవలు అత్యంత కీలకమని, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆర్. సంతోష్, జనార్ధన్, కార్యదర్శి ఎం.డి. ఖలీల్, కార్యవర్గ సభ్యులు రఫీ, శ్రీమంత్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లున్న కబోదిలు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. రేకుర్తి 20వ డివిజన్‌లో 10 లక్షలతో యుజిడి పైపు లైన్, రోడ్డు ఫార్మేషన్ పనులు ప్రారంభించారు. శాషామహల 37 డివిజన్‌లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నా బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కనిపిస్తలేదని కళ్ళున్న కబోదిల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, లయక్ ఖాద్రి, అబ్దుల్ రహమాన్, నిహాల్ అహ్మద్ అస్తపురం రమేష్, అస్తపురం తిరుమల, వెన్నం రజితా రెడ్డి, పర్వతం మల్లేశం, జక్కుల మల్లేశం, గంగిపెల్లి సంపత్, ఆవూరి లత, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గణిత ఛాలెంజ్‌లో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన ఏ.గౌతమ్ (9వ తరగతి) జాతీయ స్థాయి ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో తొలి 100 మందిలో స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం విద్యార్థుల విజయానికి కీలకమని పేర్కొని, విజేతను పుష్పగుచ్ఛం, అర్హత పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జూడో చాంఫియన్ షిప్ పోటీలకు పారమిత పాఠశాల విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్**



జనవరి 21 నుండి 25 వరకు జాతీయ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగనున్న 69 వ యస్. జి. యఫ్. అండర్-17 బాల బాలికల జాతీయ స్థాయి జూడో చాంపియన్ షిప్ పటీలకు, బాలుర 90 కిలోలపై విభాగంలో స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థి తాటికొండ రణవీర్ రాజ్ రాష్ట్రస్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు, పాఠశాల డైరెక్టర్ కె. హన్మంతరవు తెలిపారు. రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండ లోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 69వ యస్.జి.యఫ్. రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర 90 కేజీలపై విభాగంలో టి.రణవీర్ రాజ్ 10వ తరగతి (గోల్డ్ మెడల్), 73 కేజిల విభాగంలో ఎ.అభినవ్ సాయి. 10వ తరగతి (సిల్వర్ మెడల్) సాధించారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన నున్న టి.రణవీర్ రాజ్‌ను అదేవిధంగా రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన అభినవ్ సాయిని పారమిత పాఠశాలల అధినేత డా.ఇ. ప్రసాద రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుధాకర్, యస్.రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వైద్యులు అంజన్ కుమార్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 45వ డివిజన్ కార్పొరేటర్ టికెట్ కోసం బీ-ఫార్మా అభ్యర్థి సమ్రీన్ సుల్తానా-అజీమ్ దరఖాస్తు సమర్పించారు.



# అవగాహన, రోడ్డు భద్రత నిబంధనల పాటించుటతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

## - జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా 'అరైవ్ - అలైవ్' అవగాహనా సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.?జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'అరైవ్ – అలైవ్' (ARRIVE - ALIVE) అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ ప్రసంగిస్తూ కీలక అంశాలను వెల్లడించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ అన్నారు. ఇందులో ఎక్కువ శాతం ప్రమాదాలు సీట్ బెల్టు ధరించకపోవడం, హెల్మెట్ లేకపోవడం, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాల వల్లే జరిగాయని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులు ఉండటం గమనార్హమని,




ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి వెళ్లే ప్రధాన రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని సీపీ తెలిపారు. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని.. పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలను ఉదాహరణగా చెబుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.? కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరితో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరి స్వామి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరా స్వామి, డాక్టర్ సాయిదీప్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నీలం సంపత్, ఇన్స్ట్రక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

# సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

### - ట్రాఫిక్ నియంత్రణ, భద్రత ఏర్పాట్ల పై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి

### - అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం జరగనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ లతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో



పరిశీలించారు. సభా వేదిక, విద్యుత్, ఇతర ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, నీడ తదితర సదుపాయాలు తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని పోలీసు అధికారులకు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. సభను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు తగిన విధంగా ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపిడివో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్వాలిస్ వాహనం బోల్తా

## -12 మంది భక్తులకు తీవ్రమైన గాయాలు..



**సూర్య కొడిమ్యాల**

క్వాలిస్ వాహనం బోల్తాపడి 12 మందికి గాయాలైన ఘటన మంగళవారం కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన శివరాత్రి సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ దర్శనం పూర్తి చేసుకుని కొండగట్టు ఆలయానికి వెళుతుండగా వారు ప్రయాణిస్తున్న క్వాలిస్ వాహనం అదుపుతప్పి నాచుపల్లి శివారులోని జేఎన్టీయూ కాలేజీ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న చిన్న కాలువలో బోల్తాపడింది. ముందున్న వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో వాహనంలో ప్రయాణిస్తున్న సురేష్‌తో పాటు కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కాగా, వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ పల్లెపు రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య

### - అవినీతిపరుల గుండెల్లో సూర్య..

### - "నిజాన్ని నిర్భయం"గా వెలువరించేది "సూర్య"..

### - సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్యమల్యాల/రామడుగు**

.అవినీతిపరుల గుండెల్లో సూర్య ముందంజ ఉందని నిజాన్ని నిర్భయంగా వార్తలను సేకరించి ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక పనిచేస్తుందని కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంఅన్నారు. మంగళవారం కరీంనగర్ లోని సీతారాంపూర్ లో ఆయన స్వగృహంలో సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రస్తుతం నేటి సమాజంలో సూర్య దినపత్రిక ప్రజలకు ఉపయోగపడే విషయాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయడంలో ముందంజలో ఉండడం గమనార్హం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్లు ఉత్తేం మహేష్ సంకిటి తిరుపతిరెడ్డి గంగాధర రాజేశం పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు కవాతు మైదానంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్టేజీ, పార్కింగ్?, విద్యుత్?, అలంకరణ, సౌండ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 108, 102, బాల రక్షక్, సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది పేర్లను పరిశీలించి నివేదికలు పంపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ కవాతు మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పోలీస్ బందోబస్తు తో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని పలు కుల సంఘ భవనాలకు ప్రభుత్వ ఆది శ్రీనివాస్ మంగళవారం నిధులు మంజూరు చేశారు.భగవంతరావు నగర్ యాదవ సంఘం, లక్ష్మీపురం పెద్దమ్మల సంఘాలకు మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్నామని స్పష్టం చేశారు.గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని రెండు జరిగిన సంవత్సరాలలో అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు.వేములవాడ పట్టణంలో ఎక్కడికి వెళ్లిన ప్రజలు తమ సమస్యలు అలానే ఉన్నాయని అంటున్నారనీ, అసలు పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి చెప్పాలన్నారు.గత పాలకులు వేములవాడ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారనీ, వేములవాడ అభివృద్ధిని విస్మరించారన్నారు.ఏటా 100 కోట్లు రాజన్న ఆలయానికి ఇస్తాని మోసం చేశారనీ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం రాక ముందే రాజన్న ఆలయం ఎలా ఉందో ఇప్పుడు అలానే



ఉందన్నారు.ఒక్క కొత్త ఇటుక కూడా కొత్తది పెట్టలేదన్నారు.రాజన్న ఆలయం మరో 1000 ఏళ్ల ఉండేలా అధునాతన పద్ధతిలో రాజన్న ఆలయం విస్తరణ జరుగుతుందన్నారు. రాజన్న ఆలయంలో రాఫ్టింగ్ పనులు పూర్తి చేశారనీ, గత ఎన్నికల సమయంలో మీ సపోర్ట్ కోసం మీ మధ్యకు రావడం జరిగిందన్నారంఆ సమయంలో మీరు ఇచ్చిన స్ఫూర్తి మరవలేనిదనీ, ఆ సమయంలో మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడు మీకు అండగా ఉంటున్నానని అన్నారు. మూడవ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావస్తుందనీ, కొందరు కావాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. వేములవాడ పట్టణం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామనీ, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేములవాడ లో 42 కుల సంఘాలు నిధులు మంజూరు చేశామన్నారు.చౌడాలమ్మ దేవాలయానికి స్థలం కేటాయించామనీ, పెద్దమ్మల కాలనీలో మీకు చెప్పినట్లుగా నిధులు మంజూరు చేశామని తెలిపారు. పెద్దమ్మల సంఘానికి 16 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాశీ చేసుకున్నామనీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదన్నారు. పెద్దమ్మ కాలనీలో 19 మంది ఇళ్లు లేని వారు ఉన్నారనీ, వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు.పెద్దమ్మల కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేస్తామనీ, ప్రభుత్వ స్థలాన్ని రక్షించే బాధ్యత మాదన్నారు.వేములవాడ నియోజవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఎమ్మెల్యేగా నేను ఉన్నానని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పాటు పడాలని కోరారు.



## పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### - రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎసచవతీతీచసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిలో చెక్ డ్యామ్ నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చెక్ డ్యామ్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. బేగంపేట ఫారెస్ట్ బీట్ పరిధిలోని గుట్టపై నుంచి వరద నీరు కిందకు చేరి గండి పడకుండా ఉండేందుకు ఈ చెక్ డ్యామ్ నిర్మిస్తున్నారు. పొడుగు 16 మీటర్లు అడ్డం 10 మీటర్లు ఀ 0.3 మీటర్ల లోతుతో చెక్ డ్యామ్ తవ్వుతున్నారు. దీనికి రూ.6.25 లక్షల నిధులు కేటాయించారు. ఎంపిడివో బద్రి శైలజరాణి, ఇంచార్జి ఎపిఓ వరకల్ల మౌనిక, ఈసీ మల్క అఖిల పనులు పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం మట్టి పనులు జరుగుతున్నాయి.

## గాయపడిన కార్మికుడికి పరామర్శ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జోనల్ వర్క్ షాపులో విధి నిర్వహణలో ఉన్న మెకానిక్ జనార్దన్ గాయపడి రక్తస్రావం కావడంతో అత్యవసర వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా ఎవి గిరిసింహారావు, శ్రీనివాస్ పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు.

## కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో టీఆర్పీలో చేరికల జోరు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు జరిగాయి. జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ వాజిద్, టౌన్ అధ్యక్షుడు ఆర్షత్ బిన్ అలీ, టౌన్ మహిళా అధ్యక్షురాలు జింక లావణ్య ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. నూతన సభ్యులకు రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రాజకీయాల్లో ముందుకు రావాలని పిలుపునిస్తూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులుగా మట్ట రాజయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మట్ట రాజయ్యను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ బోగి పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. సంఘ నియమాలకు కట్టుబడి క్రమశిక్షణతో పని చేయాలి, క్రమశిక్షణ తప్పినచో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని, ఏ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర చైర్మన్ కు చెప్పి చేయాలని సూచించారు. ఈ పదవిలో ఒక సంవత్సరం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మట్ట రాజయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నిమించినందున రాష్ట్ర చైర్మన్ బోగె పద్మకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాములపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమం

**సూర్య ఎలిగేడు**



మండల పరిధిలోని గ్రామాలలో క్షేత్రస్థాయిలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా బాట కార్యక్రమాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సంపత్ రెడ్డి తెలిపారు.మంగళవారం మండలంలోని రాములపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను ప్రజా బాట ద్వారా గుర్తించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. విద్యుత్ సమస్యలు ఎదురైనప్పుడు 1912 టోల్ ఫ్రీ నంబర్?కు ఫోన్ కాల్ చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధి తిరుపతి, ఉప సర్పంచ్ తీట్ల విద్యాలత విజయ్, సబ్ ఇంజనీర్ ఎస్.ఎల్.ఐ. రాజ మల్లయ్య, లైన్ ఇన్?స్పెక్టర్ సూర్య నారాయణ, లైన్?మన్ భాస్కర్, ఏఎల్?ఎం లక్ష్మన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిబాబు, విద్యుత్ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి సీనియర్ సిటిజన్ల కృతజ్ఞతలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జిల్లా కేంద్రంలోని తారకరామ నగర్ లో రూ. 1కోటి 50 లక్షలతో ప్రభుత్వ వృద్ధుల వసతి భవన్, జగిత్యాల పట్టణ బై పాస్ రోడ్ లో డే కేర్ సెంటర్ మంగళవారం ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవాల సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ పిలుపు పత్రిక లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ భవన్ కు ప్రభుత్వ స్థలం, నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జీ. ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ప్రతినిధులు ఎం. డి. యాకూబ్, పబ్బా శివానందం, కండ్ల గంగాధర్, పూసాల అశోక్ రావు, సంజీవ రావు,కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్, మండలం, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఛాలెంజ్ హరిత సేనలో మొక్క నాటిన .. విద్యార్థి బుర్ర బాలు..

**సూర్య బోయినపల్లి..**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ తన పుట్టినరోజు పురస్కరించుకొని మున్నూరు కాపు సంఘం ఆవరణలో కుటుంబ సభ్యుల తన సహచర విద్యార్థులతో బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులతో కలిసి మొక్క నాటిన విద్యార్థి బుర్ర బాలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం పరితపిస్తున్న జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్ల మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలుస్తున్నారు కావున అందులో భాగంగా మా కుమారుని జన్మదినం సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, ఐలాపురం వెంకటరమణ,పొన్నం తిరుపతి, చేపూరి మహిపాల్, వంచ వీరారెడ్డి, చేపూరి దేవేందర్, బొడ్డు రమేష్, చేపూరి గణేష్, బుర్ర కనకయ్య,ఆముదాల లచ్చిరెడ్డి, ముదం కమలాకర్, దయ్యాల రాయమల్లు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కమల్ గౌడ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన సర్పంచ్

**ఎలిగేడు సూర్య**



పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను సోమవారం ర్యాకల్ దేవ్?పల్లి సర్పంచ్ మద్దెల రమాదేవి - సంపత్, ఉపసర్పంచ్ బోడిగే శివకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలోనీ పలు సమస్యలపై చర్చించారు. ప్రజా సమస్యలను గుర్తించి అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# తైక్వాండో తో బాలికలకు ఆత్మరక్షణ

**- అబ్బురపరిచిన బాలికల విన్యాసాలు - సుద్దాలలో బెల్ట్, సర్టిఫికెట్ల ప్రధానం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

మహిళలు బాలికలకు పై జరుగుతున్న అఘాత్యాల బారి నుండి కాపాడుకునేందుకు రక్షణగా తైక్వాండో దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ రుషి వాణి విద్యానికేతన్ పాఠశాలలో సన్ రైజ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 50 మంది విద్యార్థులకు బెల్ట్ ప్రధాన మహోత్సవానికి ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణ కోసమని తల్లిదండ్రులు తైక్వాండో నేర్పించడం శుభ పరిణామం అన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ విద్యను నేర్పించేందుకు పథకాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు సీఎం కప్ ద్వారా 40 ఆటలను రాష్ట్రవ్యాప్తంగా



ఆడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బాలికలు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయని, మరింతగా తైక్వాండోలో ఉన్నత స్థాయికి ఎదిగి ఒలంపిక్స్ లో మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి బాలికల్లో ఆత్మస్థైర్యం నింపుతున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

**- అబ్బురపరిచిన విన్యాసాలు..**

తైక్వాండో బెల్టు ప్రధానోత్సవం సందర్భంగా బాలికలు చేసిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. బాలికలు తలపై గొంతుపై నుదుటిపై లైట్ ట్యూబ్స్ తో పగలగొట్టడం, పుట్టపై బండరాలను సుత్తితో పగలగొట్టడం, నిప్పుతో ఉన్న టైల్స్ ను చేతితో పగల గొట్టడం, రెండు కర్రలను తిప్పడం, నాం చాక తిప్పడం లాంటి విన్యాసాలు అతిధు లను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్, పాఠశాల కరస్పాండెంట్ స్వామి దాస్, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సన్ రైజ్ తైక్వాండో కోచ్ మంగళగిరి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మో హన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి బండ నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బాలరాజు,మాజీ ఉప సర్పంచ్ నాగరాజు,నాయకులు కర్రోళ్ల భాస్కర్,బాధవేని బాలరాజు, కచ్చకాయల మహేష్,బొడ్డు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నీరెడ్డి సంజీవ్,వార్డు సభ్యులు బుర్ర రమేష్ గౌడ్,ఎర్రవెల్లి విజయ్, కుంగ్ ఫూ అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్, తైక్వాండో కోచ్ లు విజయ సింహచారి, సంతోష్, నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రికెట్ ట్రోఫీ పారుపల్లి కైవసం

**- విజేత జట్టుకు 20వేల రూపాయల బహుమతి - రన్నర్ ఆఫ్ ముత్తారం జట్టుకు పదివేల రూపాయల బహుమతి**

**సూర్య ముత్తారం**

మండల స్థాయి క్రికెట్ ట్రోఫీ పారుపల్లి కైవసం. ముత్తారం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముత్తారం క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ--2026 పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్ జనవరి 11న ప్రారంభమై ఆదివారం పోటీలతో ముగిసింది. ఆర్గనైజర్స్ గా కుక్కల చందు, మల్యాల దేవేందర్, బాలసాని రాజకుమార్, సాతిని రాకేష్, అలువోజు రాకేష్, ముసుకుల దేవేందర్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీలు నిర్వహించగా ముత్తారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి 24 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. సోమవారం రోజున జరిగిన ఫైనల్ మ్యాచ్?లో ముత్తారం జట్టు -- పారుపల్లి జట్టు తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన ముత్తారం జట్టు 12 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్?కు చేసిన




పారుపల్లి జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. అనంతరం విజేతగా నిలిచిన పారుపల్లి జట్టుకు ముత్తారం ఎసచవతీతీచ రవి కుమార్, ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ చేతుల మీదుగా మొదటి బహుమతి 20వేల రూపాయలు అందజేస్తారు. రన్నరప్?గా నిలిచిన ముత్తారం జట్టుకు రెండవ బహుమతిగా 10వేల రూపాయలు అందజేస్తారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల మరింత ఆసక్తి పెంచుకుని శారీరక దృఢత్వంతో పాటు క్రీడా ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. ఎనిమిది రోజులు నుంచి మాకు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముత్తారం మండల క్రీడాకారులకు, మండల ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, అడవి శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ–ఉపేందర్, ముత్తారం ఉప సర్పంచ్ అమ్ము రజిత--శ్రీనివాస్, ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, బీఆరచవతీతీచస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# కిశోర బాలికలకు సమాజ పరిస్థితులపై అవగాహన ఉండాలి

**- డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు**

**సూర్య, హుజురాబాద్**

కిశోర బాలికలకు సమాజ పరిస్థితిల పట్ల అవగాహన ఉండాలని, గుడ్ టచ్... బ్యాడ్ టచ్ అంటే తెలిసి ఉండాలని హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్నేహిత - 2 కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైస్కూల్ విద్య చదువుతున్న అమ్మాయిలు వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మనతో ఇతరులు మాట్లాడే మాటలు గాని వారి ప్రవర్తన గాని గమనించాలని




అన్నారు. వారి ఉద్దేశం సరికాదు అన్నప్పుడు వెంటనే వారికి దూరంగా ఉండాలని, నో చెప్పాలని అన్నారు. స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారని, దానిని తప్పక వినియోగించుకోవాలని అని అన్నారు. సమస్యలు ఉంటే నిర్భయంగా చీటీలు రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయాలని, రాసే వారి పేర్లను పొందుపరచాల్సిన అవసరం లేదని, ఫిర్యాదులు అందిన వెంటనే షీ టీం సిబ్బంది తప్పక స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్, ఎంఈవో భూపతి శ్రీనివాస్, ఎసచవతీతీచ యూనస్ ఆలీ, మండల వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఝాన్సీ ప్రసూన, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించిన వైద్యుల

**సూర్య కరీంనగర్**




కార్పొరేషన్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న నేతల నుండి మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ మడుపు మోహన్ తో పాటు పలువురు నేతలతో కలిసి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ పార్టీ శ్రేణుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సిద్ధం చేసి, తుది జాబితాను టీపీసీసీకి పంపించడం జరుగుతుందని, సర్వేలో ఆధారంగా పిసిసి గెలుపు గుర్రాలను ఎంపిక చేసి కాంగ్రెస్ పార్టీ టికెట్ ద్వారా పోటీ చేయడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియజేస్తూ, దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 22 మధ్యాహ్నం 1గం.ల వరకు అవకాశం కల్పిస్తున్నామని ఆశావహులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉన్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**




కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల పట్టణం 27వ వార్డులో ఉచిత వైద్య? శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి జ?న?ర?ల్ ఫిజీషియ?న్ డాక్ట?ర్ ప్రకాష్ ఆధ్వర్యంలో వైద్య? పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్,బీపీ,ఈసీజీ పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు గుర్రం కిరణ్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ ప్ర?జ?ల?కు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో అడ్వకేట్ అన్సర్ అలీ,మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,శ్రీకాంత్, ల?క్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

## వాగొడ్డు రామన్నపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాల అందచేత

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లందకుంట మండలంలోని వాగొడ్డురామన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవన్న సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్దిదారులకు ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్త కారింగుల రాజేందర్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లబ్ధి దారులకు విడతల ద్వారా లబ్ధి చెందే విధంగా పేదవారి స్వంత ఇంటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రణవ్ బాబులకు ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నారపు సంతోష్, చింతం వంశీ, తెప్ప రాంబాబు, తెప్ప విజయ్, గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి , గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, ఇల్లందకుంట**




ఇల్లందకుంట వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా సిరిసేడు శివాలయంలో అభిషేకములు ప్రత్యేక పూజలు పారాయణం అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కడెం వేణు. కార్యదర్శి చిదురాల వెంకటేశ్వర్లు. కోశాధికారి గుండా అన్వేష్. వాసవి వనిత క్లబ్ కార్యదర్శి గుండా రజిని. కోశాధికారి గోలి శకుంతల. జెడ్ సి రమేష్. ఆరచవతీతీచస్ గుండా కేదారి. వాసవి క్లబ్ సభ్యులు రంగాల ప్రవీణ్ కుమార్ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై పునసమీక్షించాలి...

## - జిల్లా కలెక్టర్ ను కోరిన గుద్దేటి రాజేందర్



**సూర్య కోరుట్ల**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల పట్టణంలోని 33 వార్డుల రిజర్వేషన్ ప్రక్రియపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి కొన్ని వార్డులకు అన్యాయం జరిగిందంటూ 7వ వార్డుకు చెందిన స్థానిక వార్డు సభ్యులు ముద్దేటి రాజేందర్ మంగళవారం అర్బన్ కాలనీలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వార్డుల రిజర్వేషన్ ప్రక్రియపై ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని 8వ వార్డులో 1879 ఓటర్ల గాను 303 మంది ఎస్టి ఓటర్లు ఉన్నారు 12వ వార్డులో 1731 ఓటర్లకు గాను 186 మంది ఎస్టి ఓటర్లు ఉన్నారు 23వ వార్డులో 2361 మంది ఓటర్లకు గాను 96 మంది ఎస్టి ఓటర్లు ఉన్నారు అట్టి వార్డులను జనరల్ రిజర్వేషన్ కేటాయించారు కానీ 7వ వార్డులో 2052 మంది ఓటర్లకు గాను 57 మంది ఎస్టి ఓటర్లు ఉండగా అట్టివాడును ఎస్టీ రిజర్వేషన్ కేటాయించడం వెనుక నిబంధనలు ప్రమాణాలు ఏమిటో స్పష్టం చేయాలని కోరారు ఇట్టి నిర్ణయం వల్ల బిసి వర్గాలకు అన్యాయం జరుగుతుందని గుద్దేటి రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు ఎస్టీ సోదరులతో మాకు ఎలాంటి విభేదాలు లేవు కానీ రాజ్యాంగబద్ధంగా నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని రాజ్యాంగ ప్రక్రియ ప్రకారం ఇట్టి రిజర్వేషన్ ఎలా ఖరారు అయిందని దానికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచాలని కోరారు ఇట్టి మీడియా సమావేశంలో గుద్దేటి రాజేందర్ తో పాటు పలువురు అర్బన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుని నేతృత్వంలో బిజెపి మరింత బలపడుతుంది

### - వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి వికాస్ రావు

**సూర్య - కథలాపూర్**



నూతన బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నేతృత్వంలో బారతీయ జనతా పార్టీ మరింత బలపడుతుందని వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ వికాస్ రావు ఆశా భావం వ్యక్తం చేశారు. ఆయన మండల కేంద్రంలో పర్యటనలో భాగంగా మంగళ వారం మండల బిజెపి అధ్యక్షుడు మల్యాల మారుతి ఆద్వర్యంలో పటాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. మంగళవారం డిల్లీ లో ప్రమాణ స్వీకారం చేసిన నూతన జాతీయ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపి కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వేంకటేశ్వర రావు, నరెడ్ల రవి, కంటే సత్య నారాయణ, కషోజి ప్రతాప్ , జిల్లా సత్యా నారాయణ, అల్లకొండ నవీన్ గౌడ్, గడీల గంగాప్రసాద్, పిడుగు ఆనంద రెడ్డి, కథలాపూర్ మహేష్, వినోద్, గాంధారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వార్డ్ సభ్యులను సన్మానించిన ఆటో యూనియన్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేటలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆటో కార్మికులు వార్డ్ సభ్యులుగా తంపుల రాజు హారిక,ఉత్తేమ్ శ్రీనివాస్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు కర్రోళ్ల దేవరాజు ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేల్పుల తిరుపతి, నక్క ప్రశాంత్,దేవరాజు, కోమురయ్య, సిరిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో జీఎంలు గా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పలువురు ఎజిఎం లకు జీఎం లుగా పదోన్నతి లభించింది. కొత్తగూడెం సూపర్ బజార్ ఎండి.విలాస్ శ్రీనివాస్ పోతేదార్ జీఎం గా పదోన్నతి కల్పించారు. ఈయనను డైరెక్టర్(పా) కు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. బెల్లంపల్లి ఎజిఎం పి.వీరభద్రరావు జీఎం గా పదోన్నతి కల్పించారు.

## డి.టి.ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు చేతుల మీదుగా డిటిఎఫ్ క్యాలెండర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ మండల విద్యాధికారి శ్రీ రాఘవులు,రాయికల్ డి.టి.ఎఫ్. మండల శాఖ అధ్యక్షులు ఏనుముల శంకరయ్య, మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాంపల్లి హరికృష్ణ, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు పద్మ,సభ్యులు రాజశేఖర్,నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాఘవులుకి 2026 డైరీ ని బహుకరించారు.

## డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీపీలను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం హైదరాబాద్?లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీపీ విజయ్ కుమార్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. డీజీపీ చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సత్ఫలితాలు ఇస్తోందని ప్రశంసించారు. పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేయడం వల్ల తెలంగాణలో శాంతి భద్రతలు దేశంలోనే భేషుగ్గా ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో పోలీసుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## అఖిల భారత పులుల గణన చేపట్టిన అటవీశాఖ అధికారులు..

**సూర్య మల్యాల**



అఖిల భారత పులుల గణన లో భాగంగా కొడిమ్యాల రేంజి మల్యాల మండలం లోని ఓబులాపూర్ సెక్షన్ పరిధిలో సోమవారం అటవీ శాఖ అధికారులు ఓగులాపూర్ ఫారెస్ట్ ప్రాంతంలో వన్య ప్రాణుల గణన చేపట్టారు ఇందులో భాగంగా మొదటి రోజు శాఖహార జంతువులు గణన తర్వాత మూడు రోజు మాంసాహారంజంతువులు గణన ఉంటుందని నేటి సర్వేలో కొండెంగలు దుప్పులు నెమళ్ళు మొత్తం 15వివిధ రకాల జంతువులు కనబడినట్టు సెక్షన్ ఆఫీసర్ రత్నమ్మ తెలిపారు ఆరు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు వసీం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వకీల్ పల్లి గనిని తనిఖీ చేసిన సేఫ్టీ జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 పరిధి వకీల్ పల్లి గనిని మంగళవారం రామగుండం రీజియన్ ఇంచార్జి సేఫ్టీ జీఎం కందల రఘు కుమార్ పరిశీలించి తనిఖీ చేశారు. పని స్థలాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. కంటిన్యూస్ ప్యానెల్ ను పరిశీలించారు. ఈయన వెంట ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏజెంట్ నెహ్రూ, మేనేజర్ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ సామల్ల దేవరాజు ప్రారంభించారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అబ్బన వేణి లావణ్య లింబాద్రి, వార్డు సభ్యులు బోదాసు నరసయ్య, ఉపాధి హామీ సిబ్బంది పిట్టల రజిత మరియు పులి అంజయ్య, పిట్టల లక్ష్మీనారాయణ, మాచర్ల రవి, శివరాత్రి రాజు, పిట్టల శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ (ఫైనాన్స్) గా గౌతమ్ పోట్రు కు అదనపు బాధ్యతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి డైరెక్టర్(ఫైనాన్స్) గా డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు కు అదనపు బాధ్యతలు అప్పగించింది. డైరెక్టర్(ఫైనాన్స్) గా నూనావత్ బలరాం బదిలీ అవ్వడం తో ఈ పోస్ట్ ఖాళీ ఉంది.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి అభిషేకం చేసి అనంతరం కుంకుమ పూజ, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ పూజారి వేదాంతం విజయ రామ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఈ అధ్యక్షుడు రావికంటి గుండయ్య, ఆర్యవైశ్య కుల బాంధవులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ జేపీసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేపీసీ కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్,ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్, కోశాధికారిగా కడుకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా సింగని శ్యాంసుందర్,యాచమనేని కిరణ్ బాబు,సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎద్దండి ముత్యం రాజు రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్,కళ్ళెం శ్రీనివాస్, ఎద్దండి జితేందర్ రెడ్డి,తీగుళ్ళ గోపాల్ రెడ్డి,కనికరపు లక్ష్మణ్,గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్,ఎన్నికల పర్యవేక్షకులుగా గుర్రాల వేణు,పటేల్ నరేందర్, నాగమల్ల శ్రీకర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ గా ఇరుగురాల భాగ్యలక్ష్మి ని నియమించగా నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఇరుగురాల వెంకటి, రాష్ట్ర అధ్యక్షుడు కుక్క చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కల్లపల్లి నర్సింగరావు, ఇరువురాల తిరుపతి, ఇరుగురాల రాజమల్లు, ఇరుగురాళ్ల శ్యాము, ఇరుగురాల పోశం, ఇరువురాల రవి, తిరుపతి, శంకరమ్మ, రాధమ్మ పాల్గొన్నారు

## సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క – సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంగళవారం సమ్మక్క జాతర ఏర్పాట్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ, సహకారాలు కావాలన్నా తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేయడంలో ఎలాంటి అశ్రద్ధ చేయరాదన్నారు. అనంతరం గద్దెల వద్ద సమ్మక్క – సారలమ్మకు బంగారం చెల్లించి మొక్కులు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, దేవాదాయ శాఖ ఉద్యోగులు, సమ్మక్క జాతర కమిటీ పాలకవర్గం పాల్గొన్నారు.



# మద్యం - మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- పలు గ్రామాల్లో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ - విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి**
**- బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్**

**సూర్య - కథలాపూర్**

మద్యం,మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. మంగళ వారం ఆయన మండలంలోని చింత కుంట, భూషణ్ రావు పేట, కథలాపూర్, సిరికొండ గ్రామాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ల ను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు.మండలంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన మోడీ గిఫ్ట్ పేరుతో సైకిళ్ల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకొనే సమయంలో ఎదుర్కొంటున్నా ఇబ్బంది



లను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాదు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించే నాయకత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఉందని గుర్తు చేశారు. విద్యే అభివృద్ధికి మూలమని నమ్మే బారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గంను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, సర్పంచులు మల్యాల రమేష్, నాగం భూమయ్య, న్యావనంది శేఖర్, ముదాం రవి, బద్రి సత్యం, ఎడ్మల వినోద్ రెడ్డి, గడీల గంగా ప్రసాద్, జలంధర్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, చిత్కూరి మల్లయ్య, చేట్ పల్లి ప్రసాద్, తిరుపతి, రాజేందర్, కథలాపూర్ మహేష్. బీజేవైఎం మండల అధ్యక్షుడు శివ, కమలాకర్, కాషోజి ప్రతాప్, వెంకటేష్, శ్రీకర్, అనిల్ రెడ్డి, వీరేందర్, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, రాజయ్య, రవి, తదితరులు ఉన్నారు .

# వాసవి మాతకు ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్య నాయకులు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాం పల్లిలో రాజరాజేశ్వర కిరాణా షాప్ వద్ద మంగళవారం తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘ వ్యవస్థాపకులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా వాసవి మాత నివాళులు అనంతరం వారు మాట్లాడుతూ వాసవి మాత (కన్యకా పరమేశ్వరి) వైశ్యుల కులదేవత ఆదిపరాశక్తి అవతారం ఆమె జీవితం ధర్మం, శాంతి, అహింసకు నిదర్శనం పెనుగొండలో కుసుమ శ్రేష్టి అనే వైశ్యరాజు కుమార్తెగా జన్మించి చక్రవర్తి విష్ణువర్ధనుడి బలవంతపు పెళ్ళికి నిరాకరించి తన సిద్ధాంతాలకు కట్టుబడి 102 కుటుంబాలతో సహా అగ్ని ప్రవేశం చేసి అమరత్వం పొందింది, వైశ్యులకు



మార్గదర్శకురాలైంది అహింసా మార్గం విష్ణువర్ధనుడు బలవంతం చేయడంతో, వాసవి తన సిద్ధాంతాలకు అనుగుణంగా యుద్ధాన్ని కాదని, అహింసా మార్గాన్ని ఎంచుకుంది, వైశ్యుల ఆరాధన కుల దేవతగ, వాసవి అహింసా సిద్ధాంతాలు, స్త్రీల గౌరవాన్ని కాపాడిన విధానం వైశ్యులను కట్టిపడేసింది. అప్పటి నుండి ఆమెను కన్యకా పరమేశ్వరిగా, వైశ్యుల కులదేవతగా పూజిస్తున్నారు. అని అన్నారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ నీ వాసవి పెనుగొండ జిల్లాగా మార్చిన శుభ సందర్భముగా ఓసీలకు 10% రిజర్వేషన్ కల్పించినందుకు ఆరు నెలల క్రితం ఆర్యవైశ్యులకు ఓసి లందరికీ జాబ్స్ వచ్చినవి శుభ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,సీఎం,చంద్రబాబు పవన్ కళ్యాణ్, లోకేష్ కృషి అందరిదీ ఉన్నదని పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ అధ్యక్షులు సదాశివ గుప్తా సతీష్ గుప్తా రవికిరణ్ గుప్తా చంద్రశేఖర్ గుప్తా ఇరుకుల్ల సంతోష్ గుప్తా ముత్యం శ్రీనివాస్ గుప్తా గంప సంతోష్ గుప్తా భూషణం గుప్తా లక్ష్మణ్ గుప్తా లద్దు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి

**- బీజేపీ నేత వికాస్ రావు**

**సూర్య, వేములవాడ**

కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన "మోడీ గిఫ్ట్" కార్యక్రమం వేములవాడ అర్బన్ మండలంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మారుపాక గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగాలన్నదే కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, ఈ సైకిళ్ల పంపిణీ



కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి స్పందించే నాయకత్వం బండి సంజయ్ దని డాక్టర్ వికాస్ పేర్కొన్నారు. విద్యే అభివృద్ధికి మూలమని నమ్మే భారతీయ జనతా పార్టీ కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు బానిసవకుండా క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు విద్యతోపాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు అలవరుచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్,సర్పంచ్ మల్లేశం, ఉప సర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు, నాయకులు లింగంపల్లి శంకర్, చంద్రగిరి ప్రశాంత్, గుండకర్ల లక్మణ్, అంజన్న యాదవ్, తుమ్మల రాజవ్వ , పెరంగని మల్లేశం, ముదం శ్రీనివాస్, సాయిర్నాథ్, పల్లెబోయిన శేఖర్, కనకరాజు, రాములు, రమేష్,భాస్కర్, సంజీవ్ రెడ్డి, సురువు వెంకట్, రాములు, మహేష్, ప్రశాంత్, దేవేందర్, రాంబాబు, సిల్వేని ప్రశాంత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భాద్యతలను స్వీకరించిన రవి కిరణ్

**సూర్య - కథలాపూర్**



మండల నూతన ఎస్సైగా రవి కిరణ్ స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళ వారం భాద్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై నవీన్ కుమార్ ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లాగా ఆయన స్థానంలో జగిత్యాల నుండి ఇక్కడికి బదిలీ పై రవి కిరణ్ వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడుతు, నేరాల నియంత్రణ,ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవ చేస్తానని చెప్పారు.

## క్రీడల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోండి..

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో ఈనెల 22న రామడుగు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జరగబోయే గ్రామ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయిలో జరగబోయే క్రీడా పోటీలలో రామడుగు క్లస్టర్ పరిధి రామడుగు తిరుమలాపూర్ పాఠశాలలలోని విద్యార్థులు వాలీబాల్ కోకో కబడ్డీ అథ్లెటిక్స్ తో పాటు పలు క్రీడలలో ఆసక్తి ఉన్నవారు నేడు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసేవారు ఆన్లైన్ ఫామ్ తో పాటు ఆధార్ కార్డు సమర్పించాలన్నారు.

## తపస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన భారత్ సురక్ష సమితి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు బోయినపల్లి ప్రసాదరావు, కొక్కుల రాజేష్ లను ఘనంగా వారిని సన్మానించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నీ రాష్ట్ర వ్యాప్తంగా పేరు వినపడేలా మీరు పని చెయ్యాలని కోరారుతు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, ఎన్నమనేని అశోక్ రావు, ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాథం,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ,జిల్లా సామజిక సమర్సత అధ్యక్షులు చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు,వేముల దేవరజం, ఎడమల వెంకట్ రెడ్డి, నరెందుల శ్రీనివాస్, గడడు భుమన్నా, ,సిరిపురం గంగారం కొత్తకొండ బలాన్న, బొందుకురి శ్రీనివాస్, న్యాయవాది అను మాండ్ల బుజంగం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ఎస్సైగా అనిల్ కుమార్

**సూర్య మల్లాపూర్**



మండలంలో నూతన ఎస్సైగా ఎ. అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కె.రాజు సిసిఎస్ కి బదిలీపై వెళ్ళారు.

## బీఆర్ఎస్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఉప్పలంచ భవాని

**సూర్య పెగడపల్లి**



బీఆర్ఎస్ పార్టీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఉప్పలంచ భవాని లక్ష్మన్ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళ వారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఆరవెల్లి గ్రామ సర్పంచ్ ఉప్పులాంచ భవాని లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా కుంటాల వనజ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిరాచకొండ ఆనంద్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా కాశెట్టి వీరేశం, ఎల్కటూరి రవి, ఆసంపెల్లి రజిత రమణాకర్,నామ సురేం దర్ రావు ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,బాల్సాని శ్రీనివాస్, కొత్తపెల్లి తిరుపతి,గంగాధర్ ఉపసర్పంచులు గోలి సంజీవరెడ్డి, కస్తూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అటవీ రేంజ్ పరిధిలో టైగర్ ఎస్టిమేషన్

**సూర్య జగిత్యాల**



ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాలో అటవీ సిబ్బందికి అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ పద్మారావు ఆధ్వర్యంలో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని ఫారెస్ట్ అధికారులకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా నిర్వహి స్తారని అటవీ జంతు గణన లో భాగంగా మొదటి మూడు రోజులు శాఖా హార, మిగతా మూడు రోజులు మాంసాహార జంతు గణనను జగిత్యాల రేంజ్ లోని నాలుగు సెక్షన్ల పరిధిలోనీ బీట్లలో మంగళవారం ప్రారంభమైం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు రవికుమార్, మహేష్, శంకరయ్య, ప్రవీణ్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కోనరావుపేట ధర్మారం గ్రామంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన విప్**

**సూర్య కోనరావుపేట**

పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోనరావుపేట మండలం పర్యటించారు.ధర్మారం గ్రామంలో అర్హులైన 106 మంది లబ్ధిదారులకు 1 కోటి విలువైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 86 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదన్నారు.. తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే 6 కిలోలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో



నమోదు చేసినట్లు తెలిపారు.నిరుపేదలకు పక్క ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు.రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కోనరావుపేట మండలంలో త్వరలోనే 35 ఎకరాల్లో ఒక ప్రభుత్వ పరంగా అభివృద్ధికి శ్రీకారం చుడతామని తెలిపారు.మండల పరిధిలోని ప్రభుత్వ భూముల సర్వే చేసి విస్తీర్ణంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపిడివో స్నిగ్ధ, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,మాజీ జడ్పీటిసిలు బండ నర్సయ్య యాదవ్,గొట్టే రుక్మిణి,జిల్లా కార్యదర్శి చేపూరి గంగాధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న,ప్రభాకర్ రెడ్డి,అజీమ్ పాషా, సర్పంచులు లక్ష్మారెడ్డి, అప్పాల నాగభూషణం, సింగం శ్రీహరి,జిన్న అనూష అనిల్, ఉపసర్పంచ్ లు వెలిశాల శ్రీనివాస్, మానుక సత్యం,కట్ల బీరయ్య,నాయకులు బైరగోని నందం గౌడ్, వీరవేని తిరుపతి యాదవ్,నూగురి గణేష్,బొర్ర రవీందర్,రమేష్ రెడ్డి,బుర్ర రమేష్, ఇప్ప రాములు,బాలరాజు,కుంట శ్రీనివాస్,అతికం శ్రీనివాస్, వంగపల్లి దేవరాజు, నక్క హరీష్, శివరాత్రి శ్రీనివాస్, పాకాల వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నట్లు, ప్రభుత్వ అందిస్తున్న సహాయ సహకారాలతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ అన్నారు. మంగళవారం చెల్పూర్ రైతు వేదిక లో కేంద్ర ప్రభుత్వం (ఎస్ ఎఫ్ ఏ సీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘం, సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆమె మత్స్య ఉత్పత్తిదార సంఘాల సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...మత్స్య కారులు ఆర్థికాభివృద్ధి సాధించేం




దుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేయాలన్నారు. వీటి ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించవచ్చన్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ, చేపల ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం,నాణ్యమైన విత్తనాలు ఎరువుల, చేపల నిల్వలకు ప్రత్యేక శీలీకరణ కేంద్రాలు వంటి సదుపాయాలు కల్పించబడతాయని అన్నారు. సంఘాల్లో ప్రతీ మత్స్యకారుడు లాభాలు అర్జించి, ఆ కుటుంబాలు ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ మత్స్యకార సంఘాల ప్రాజెక్ట్ ఇంచార్జ్ పి.వినోద్ కుమార్ సంఘం చైర్మన్ గొడుగు సమ్మయ్య మత్స్యకార కమ్యూనిటీ హెడ్ సీనియర్ పాత్రికేయులు అనుమాస రాజేందర్ డైరెక్టర్లు తిరుపతి, రాజు,భాస్కర్, ప్రవీణ్, ఐలయ్య, రాజేందర్, రమేష్, రోజారాణి, తిరుపతి, రమేష్, శ్రీనివాస్, పంజా రమేష్, నరసన్న, చంద్రమౌళి, గువ్వల రవి, మత్స్యాకారులు పాల్గొన్నారు.

## జాతీయ గణాంక సర్వే

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ గణాంక సర్వేను మంగళవారం నిర్వహించారు. వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక స్థితి, పనితీరు, అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులను అంచనా వేయడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చగారి రాకేశ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చేకుట వెంకటేశ్, గ్రామ పంచాయతీ పాలకవరం రామసులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా దొనకొండ హనుమయ్య

**సూర్య మల్యాల**

మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా అంబేద్కర్ సంఘం కార్యవర్గం కమిటీ ఎన్నుకున్నారు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా దొనకొండ హన్మయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు దొనకొండ రమేష్, ప్రధాన కార్యదర్శి కలవాలా అంజయ్య, సంయుక్త కార్యదర్శి బొల్లి బాబు, కోశాధికారి చిట్యాల గంగాధర్ ల ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతన ఎన్నికైన కమిటీసభ్యులను ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కమిటీ జిల్లా సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం న్యాయ సలహాదారులు అడ్వకేట్ బొల్లి కిషన్ శుభాకాంక్షలు తెలిపారు.

## "కస్తూర్బా" లో "స్నేహిత" పై అవగాహన సదస్సు..

**- విద్యార్థినులు ధైర్యంగా పోరాడాలి.. - ప్రభుత్వ వైద్యులు పవన్ కుమార్**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా బాలికల కళాశాలలో మంగళవారం విద్యార్థులకు స్నేహిత పేజు2 పై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పాలకేంద్రం దగ్ధం..

**- కాలి బూడిదైన వస్తువులు**

**సూర్య తిమ్మాపూర్**

షార్ట్ సర్క్యూట్ తో తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని కరీం నగర్ పాలకేంద్రం దగ్ధం అయింది.మంగళవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ తో మంటలు రావడంతో పాల కేంద్రంలో ఉన్న కంప్యూటర్, ఇన్వేటర్, మానేటర్ సిపి, మిల్కనేజర్, వెయింగ్ మిషన్‌తో పాటు వైరింగ్ పూర్తిగా కాలిపోయిందని సుమారు వీటి విలువ రూ. 1,50,000 వరకు ఉంటుందని పాలకేంద్రం చైర్మన్ తమ్మణవేణి శ్రీనివాస్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**- తిలకించిన భక్తులు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రాత్రి శ్రీ గోదా పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణ కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం ఉదయం స్వామివారికి బలి హరణము, హవనము , ప్రత్యేక పూజలను వేద పండితులు నందకిషోరా చార్యులు,ఇతర వేద పండితులు ఆధ్వర్యంలో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. రాత్రి స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ విశేషాలను విశిష్టతలను వారు భక్తులకు సవివరంగా వివరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక మానసికోల్లాసం

**- ఇంచార్జి ఎంపీడీవో శ్రవణ్ కుమార్**

**సూర్య రామడుగు**

క్రీడలతో విద్యార్థులకు శారీరక మానసికోల్లాసం కలుగుతుందని ఇంచార్జి ఎంపీడీవో శ్రవణ్ కుమార్ అన్నారు. సీఎం కప్ రాముడు రామడుగు మండలం వెదిర క్లస్టర్ లెవల్ క్రీడాపోటీలను వెదిర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ఎంపీవో శ్రవణ్ కుమార్ హాజరై అనంతరం మాట్లాడుతూ క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ఓటమి గెలుపునకు నాంది అని గెలిచినప్పుడు పొంగిపోకుండా ఓడినప్పుడు కుంగిపోకుండా నిలకడగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఖోఖో కబడ్డీ రన్నింగ్ వాలీబాల్ అథ్లెటిక్స్ తదితర పోటీలను నిర్వహించారు. క్లస్టర్ లెవల్లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను మండలస్థాయికి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపికచేస్తామని ఎస్జీఎఫ్ మండల సెక్రటరీ దత్తాత్రేయ శర్మ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈవో రంగనాథశర్మ వెదిర గడిపి ఉన్నత పాఠశాల హెచచవతీతీచం కె.రాజమల్లయ్య పీడీ ఇజాజ్ పీఈటీ సాయికృష్ణ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలువురు ఎస్సైల బదిలీలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న పలువురు ఎస్సై వివిధ ప్రాంతాలకు బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎ.అనిల్ ను మల్లాపూర్ మండలానికి, కథలాపూర్ ఎస్సై గా పనిచేస్తున్న జి.నవీన్ కుమార్ ను ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఎస్సైగా పనిచేస్తున్న కోసన రాజును జిల్లా సిసిఎస్ కు బదిలీ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## వేములవాడ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

**- ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ రావు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ రావు తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలనుకునే వారు వాహన రుసుముపై 50 శాతం చెల్లించాలని సీఐ తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## కారు ఢీకొని గేద మృతి

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని ఒక గేదె మృతి చెందింది.గ్రామస్థులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఎలిగేడు నుంచి సుల్తాన్ పూర్ వైపు అతివేగంతో వస్తున్న కారు రహదారిపై ఉన్న గేదెను ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె కీర్తి స్వామికి చెందినదిగా గుర్తించారు.గేదె విలువ లక్ష రూపాయలకు పైగా ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. రహదారులపై వాహనాలు అధిక వేగంతో వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షునికి వికాస్ రావు పరామర్శ

**సూర్య - కథలాపూర్**



భారస సీనియర్ నాయకుడు, మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు లోక బాపు రెడ్డిని మంగళ వారం భూషణ్ రావు పేటలో భాజపా వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు పరామర్శించారు. వారం రోజుల క్రితం మృతి చెందిన లోక నర్సమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బాపురెడ్డి కీ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు భాజపా నాయకులు తదితరులు అన్నారు.